విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 17 జనవరి 2025 పేజీలు : 4 వెల : 2.00

## అధికారులు ఏసీ రూమ్‌లు వదిలి ఫీల్డ్‌లోకి వెళ్లాలి

## 'కర్మయోగి' పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్



అధికారులు ఏసీ రూమ్‌లు వదిలి ఫీల్డ్‌లోకి వెళ్లాలి
'కర్మయోగి' పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్

అధికారులు ఏసీ రూమ్‌లు వదిలి ఫీల్డ్‌లోకి వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫీల్డ్ లో అనుభవం వస్తుందని, పైస్థాయికి ఎదిగినప్పుడు అది ఉపయోగపడుతుందని, కానీ ఈ మధ్య కాలంలో ప్రజల్లోకి వెళ్లాలనే ధోరణి తగ్గిపోతోందని అన్నారు.సుదీర్ఘ కాలం సివిల్ సర్వెంట్ గా పని చేసిన గోపాలకృష్ణం నాయుడు రాసిన 'కర్మయోగి' పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్నారు సీఎం. ఫస్ట్ పీఎం జవహార్ లాల్ నెహ్రూ నుంచి ప్రజెంట్ పీఎం నరేంద్ర మోదీ వరకు పనిచేసిన ఐఏఎస్ అధికారి గోపాల కృష్ణం నాయుడు అని కొనియాడారు. కొత్తగా సర్వీసుల్లో చేరే వారు ఇలాంటి సీనియర్ల నుంచి నేర్చుకోవాలని సూచించారు. ఒకప్పుడు ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన అధికారులు ఉన్నారని, వారు ఏం చేసిన ప్రజల బాగు కోసమే చేసేవారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. డా.శంకరన్, శేషన్, డా. మన్మోహన్ సింగ్ లాంటి వారు ఎంతో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్.ఆర్.శంకరన్ ఎప్పుడూ పేద ప్రజల కోసమే ఆలోచించేవారని, వారి జీవితాల్లో వెలుగు తీసుకువచ్చేందుకు పనిచేసి సక్సెస్ అయ్యారని చెప్పారు. అదే విధంగా శేషన్ ఎలక్షన్ కమిషన్ లో సంస్కరణలు తెచ్చి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఇక మన్మోహన్ సింగ్ బ్యూరో క్రాట్ నుంచి నాయకునిగా సక్సెస్ అయ్యారని అన్నారు. పీవీ నరసింహారావు తో పనిచేసి.. క్లోజ్డ్ ఎకానమి నుంచి ఓపెన్ ఎకానమి చేయడంలో కీలక పాత్ర పోషించి సక్సెస్ అయ్యారని కొనియాడారు. బ్యూరోక్రాట్ గా, నాయకుడిగా, ప్రధానిగా సక్సెస్ అయ్యారని అన్నారు. ఇలాంటి ఎందరో అధికారులను ఆదర్శంగా తీసుకుని, వారి అనుభవాలను నేటి సివిల్ అధికారులు నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తన రాజకీయ అనుభవాలను పంచుకున్నారు సీఎం రేవంత్. స్థానికి సంస్థల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ గా, మండలి సభ్యుడిగా.. ఎమ్మెల్యేగా, ఎంపీగా, ప్రస్తుతం సీఎం గా ఎంతో మంది అధికారులను చూస్తూ వస్తున్నానని..అప్పట్లో అధికారులు ప్రజా జీవితంలోనే గడిపేవారని అన్నారు. నాయకులు ఏదైనా చేద్దాం అనుకున్నపుడు అందులో ఉండే మంచి చెడులు గురించి చెప్పేవాళ్లని, నాయకులు మంచి నిర్ణయాలు తీసుకునేలా అవగాహన కల్పించేవారని అన్నారు.

## మహాశివరాత్రి జాతరకు 780 ప్రత్యేక బస్సులు..!




మహాశివరాత్రికి తెలంగాణలోని ప్రముఖ ఆలయాలు సిద్ధం అవుతున్నాయి. వేములవాడకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రతీ ఏటా మహాశివరాత్రికి వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఈ సారి కూడా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.కాగా, రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచే భక్తులకు వేములవాడ నుంచి మహాశివరాత్రి జాతరకు 780 ప్రత్యే బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది.మహాశివరాత్రికి వేములవాడకు భారీ సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఈ నెల 25, 26, 27 తేదీల్లో జరిగే మహాశివరాత్రి జాతరకు 780 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణ యం తీసుకున్నారు. ప్రత్యేక చార్జీలు వసూలు లేకుండానే హైదరాబాద్ వరంగల్ కరీంనగర్, కామారెడ్డి కోరుట్ల, మెట్ పల్లి జగిత్యాలతోపాటు పలు ప్రాంతాల నుండి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు లను నడిపిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.గత ఏడాది శివరాత్రి వేళ 680 ప్రత్యేక బస్సులు నడిపారు. కాగా, ఈ ఏడాది మరో వంద బస్సు సర్వీసును అదనంగా కేటాయించాలని నిర్ణయించారు. మహాశివరాత్రి మూడు రోజుల జాతర కోసం దాదాపు లక్ష మంది భక్తులు రాకపోకలు సాగించే అవకాశం ఉంది. దీంతో, ఈ మేరకు బస్సులను ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు. తిప్పాపూర్, జగిత్యాల బస్టాండ్ నుండి ప్రత్యేకంగా ఈ బస్సులు నడవనున్నాయి. తిప్పాపూర్ బస్టాండ్ నుండి రాజన్న ఆలయానికి ఫిబ్రవరి 25, 26, 26 తేదీల్లో 14 బస్సులు ఉచితంగా ఏర్పాటు చేశారు.

## రూపురేఖలు మారబోతున్న

## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహుడు..!



ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది.బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందుచేస్తోంది.యదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపడం చేయాలని భావించినా.. అది కార్యరూపం దాల్చలేదు.68 కిలోలతో బంగారు తాపడం..ప్రధాన ఆలయ దివ్య గోపురం స్వర్ణ తాపడానికి మొత్తం 165 కిలోల బంగారు తాపడానికి రూ.65 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. దాతల నుంచి విరాళాల ద్వారా పదకొండు కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమాకూరింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ఆలయ అధికారులతో స్వర్ణ తాపడంపై ఎప్పటికప్పుడు సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలయ సందర్శన సమయంలో ఆలయ ముఖ్యుల సూచనల మేరకు 68.84 కిలోల బంగారం సరిపోతుందని అధికారులు నిర్ణయించారు.ఆలయ హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు పూర్తయ్యాయి. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి వచ్చిన బంగారం, విరాళం తోపాటు హుండీ ఆదాయాన్ని వెచ్చించారు.

## శామీర్‌పేట్, మేడ్చల్ వైపు ఉంటున్న

## పబ్లిక్‌కు మంచి రోజులొచ్చాయ్..



శామీర్‌పేట్, మేడ్చల్ వైపు ఉంటున్న పబ్లిక్‌కు
మంచి రోజులొచ్చాయ్

శామీర్‌పేట్, మేడ్చల్ వైపు ఉంటున్న పబ్లిక్‌కు మంచి రోజులొచ్చాయ్. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో కారిడార్లలో సర్వే పనులు మొదలయ్యాయి.ఫిబ్రవరి నెలాఖరు లోపు ట్రాఫిక్ సర్వే, భూ సామర్థ్య పరీక్షలు పూర్తి కానున్నాయని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. జేబీఎస్ నుంచి మేడ్చల్ (24 కి.మీ), జేబీఎస్ నుంచి శామీర్ పేట్ (21 కి.మీ) మెట్రో కారిడార్ లకు డీపీఆర్‌ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. డీపీఆర్‌ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని.. అవి... ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్) అని ఆయన వివరించారు.ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్?లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలను పరిశీలిస్తామని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు.ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికే హెచ్ఎండీఏ, జాతీయ రహదారుల సంస్థ కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం వల్ల, ఇప్పుడు మెట్రో సంస్థ జేబీఎస్–మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జేబీఎస్–శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల భూసామర్థ్య పరీక్షలు చేస్తుందని ఆయన తెలిపారు. వీటిలో మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయని.. ఈ నెలాఖరులోగా మొత్తం అన్ని ప్రాంతాల్లో ఈ పరీక్షలు పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఈ అధ్యయనాలు అన్నీ పూర్తి చేసి మార్చి నెలాఖరుకు శంషాబాద్ విమానాశ్రయం ఫ్యూచర్ సిటీ మార్గంతో సహా ఈ మూడు మెట్రో మార్గాల డీపీఆర్‌లను పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం సమర్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత డీపీఆర్‌లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## మేడ్చల్ పట్టణంలో

## పట్టపగలు నడిరోడ్డుపై హత్య



ఉలిక్కిపడ్డ హైదరాబాద్..
మేడ్చల్‌లో 'రక్త చరిత్ర' మర్డర్..
పట్టపగలు నడిరోడ్డుపై ఎలా చంపారో చూడండి

మేడ్చల్ లో పట్టపగలే నడిరోడ్డుపై కత్తులతో ఒక వ్యక్తిని చంపిన ఘటన సంచలనం సృష్టించింది. ఉమేష్ అనే వ్యక్తిని సినిమాను తలపించేలా కత్తులతో పొడిచి చంపీ రోడ్డుపై నుండి నడుచుకుంటూ వెళ్లిన ఇద్దరు వ్యక్తుల గురించి తెలిసింది. సొంత అన్నను తమ్ముడు, వరుసకు తమ్ముడయ్యే మరో యువకుడు కలిసి కత్తులతో కసి తీర పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ హత్యకు కారణం కుటుంబ కలహాలేనని పోలీసులు దర్యాప్తులో తేల్చారు. మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారం పేటకు చెందిన గన్యా మేడ్చల్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్యా కుటుంబంతో సహా మేడ్చల్ లో నివాసం ఉంటున్నాడు. ఆయనకు ఉమేష్, రాకేష్ అనే ఇద్దురు కొడుకులు ఉన్నారు. పెద్ద కొడుకు ఉమేష్ గత కొద్ది రోజులుగా ఏ పని చేయకుండా జులాయిగా తిరుగుతూ మద్యం మత్తులో వచ్చి తల్లిని కొట్టి వేధింపులకు గురి చేస్తున్నాడని విసిగిన రాకేష్.. బంధువుల అబ్బాయి లక్ష్మణ్ తో కలిసి ఇద్దరు ఉమేష్ తో గొడవ పడ్డారు. అతను తప్పించుకుని జాతీయ రహదారిపైకి రావడంతో అక్కడే కింద పడేసి కత్తులతో పొడిచి హత్య చేశారు. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఉమేష్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు




**-డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన ఆటో డ్రైవర్ కి మూడు రోజుల జైలు శిక్ష,119 మందికి జరిమానా..**

**-వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.....**

**వేములవాడ ఫిబ్రవరి 16 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 120మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా ఆటో డ్రైవర్ కి మూడు రోజుల జైలు శిక్ష,2000/ – రూపాయల జరిమాన,మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 119 ద్విచక్రవాహన దారులకు జరిమాన (23,8500/-రూపాయల) విధిస్తు వేములవాడ %జీఖీజవీ% మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు..వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ ,ట్రాఫిక్ ఎస్.ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అక్రమ నిర్మాణాలను అరిట్టాలి



**-సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్....**

**నిజాంపేట్, ఫిబ్రవరి 16 (మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ డిమైండు చేశారు. వారు మాట్లాడుతూ నిజాంపేట్లోని బేరాక్ చర్చ్ ఎదురుగ వున్నా అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, సంతోష్ నాయక్ అనే వ్యక్తి మున్సిపల్ చట్టలకు వెతిరేకంగా జిం2 పర్మిషన్ తీసుకొని జిం6 అదునపు అంతస్థులు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు అని అన్నారు. అలాగే ప్రక్కనే వున్నా సర్వే నెంబర్ 87 ప్రభుత్వ స్థలంలో కొంత ఆక్రమించి ఈ భవనం నిర్మిస్తున్నారు అని స్థానికంగా వున్నా ప్రజలు ఆరోపిస్తున్నారు అని వారు గుర్తు చేశారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఇటు వైపు చూడకపోవడం అనేక అనుమానాలు వస్తున్నాయి అని అన్నారు. కనుక వెంటనే అటి స్థలని పరిశీలించి తగు చర్యలు తుసుకోవాలని వారు డిమైండు చేస్తారు.

నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, సంతోష్ నాయక్ అనే వ్యక్తి మున్సిపల్ చట్టలకు వెతిరేకంగా జిం2 పర్మిషన్ తీసుకొని జిం6 అదునపు అంతస్థులు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు అని అన్నారు. అలాగే ప్రక్కనే వున్నా సర్వే నెంబర్ 87 ప్రభుత్వ స్థలంలో కొంత ఆక్రమించి ఈ భవనం నిర్మిస్తున్నారు అని స్థానికంగా వున్నా ప్రజలు ఆరోపిస్తున్నారు అని వారు గుర్తు చేశారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఇటు వైపు చూడకపోవడం అనేక అనుమానాలు వస్తున్నాయి అని అన్నారు. కనుక వెంటనే అటి స్థలని పరిశీలించి తగు చర్యలు తుసుకోవాలని వారు డిమైండు చేస్తారు.

## పేదల సంక్షేమం

### కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**-రాష్ట్రంలో సాహసోపేతం"కుల గణన"...**

**-ఎస్సీ వర్గీకరణకు చర్చబద్ధత కల్పించనున్న కాంగ్రెస్...**

**-గాలిలో దీపంగా మారిన గజ్వేల్ అభివృద్ధి...**

**-సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి...**

**-భారీగా బెజుగమా గ్రామ యువత కాంగ్రెస్ లో చేరిక...**

**గజ్వేల్ ఫిబ్రవరి 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)** పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చారిత్రాత్మకంగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ నేత శివారెడ్డి, మల్లేషం గౌడ్ ఆధ్వర్యంలో బెజుగామకు చెందిన పలువురు యువకులు ప్రవీణ్ అనిల్ కన్నాకర్ దివాకర్ రాజు మహిపాల్ శ్యాం కుమార్ స్వామి ప్రవీణ్ సాయి మధు అనిల్ రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా కుల గణన సాహసోపేతమని, చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుండగా, అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా ఆయన ప్రకటించారు. పంట రుణమాఫీ, రైతు భరోసాతో అన్నదాతలు సంతోషంగా ఉండగా, త్వరలోనే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ, ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధీటుగా తిప్పికొట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలుకు సుముఖంగా ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి బీసీల పాలిట దైవంగా నిలుస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గజ్వేల్ అభివృద్ధి గాలిలో దీపంగా మారిందని, మన ఎమ్మెల్యే కెసిఆర్ బయటకు రాడని, దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే పెండింగ్ దశలో నిలిచిపోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ నక్క రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు లేవు.. నిధులు రావు...!




**-పంచాయతీలకు సర్పంచులు లేక నిలిచిన 15వ ఆర్థిక సంఘం నిధులు...**

**-2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రావాల్సిన రూ.1,514 కోట్లు...**

**-పాలకమండళ్లు ఉంటేనే నిధుల విడుదల...**

**-మార్చి 31లోపు ఎన్నికలయ్యే అవకాశం మృగ్యం...**

**-ఏడాది నిధులను కోల్పోయే ప్రమాదం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ,ఫిబ్రవరి 16 ( మన వార్త జిల్లా ప్రతినిధి )** రాష్ట్రంలో పంచాయతీల పాలక మండళ్ల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది. అయినా..వాటికి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి. పలు కారణాల వల్ల ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నా..దీని ఫలితంగా పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి. గతేడాది ఫిబ్రవరిలో పంచాయతీల సర్పంచ్‌ల పదవీకాలం ముగియగా..అప్పటినుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో తెలంగాణలోని పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద కేంద్రం రూ.1,514 కోట్లను కేటాయించింది. కానీ , పంచాయతీల్లో పాలక మండళ్లు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని మార్గదర్శకాలు చెబుతున్నాయి. దీంతో ఏడాదిగా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. మరోవైపు పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,152 కోట్లను కేటాయిచగా.. ఈ నెల 7వ తేదీ నాటికి రూ.2,109 కోట్లు విడుదలయ్యాయి. కర్ణాటకకు రూ.1,120 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మాత్రమే సర్పంచ్‌లు లేనికారణంగా నిధులు విడుదల కాలేదు. ఈ నిధులను కోల్పోవాల్సి వస్తుందన్న కారణంతోనే రాష్ట్ర ప్రభుత్వం మార్చి 10వతేదీ నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావించింది. కానీ , రాష్ట్రంలో మారిన రాజకీయ , సామాజిక పరిస్థితులతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. దీంతో ఈ ఏడాది కేంద్రం నుంచి అందాల్సిన ఆర్థికసంఘం నిధులపై సందిగ్ధం నెలకొంది.నిధుల విడుదలలో నిక్కచ్చిగా కేంద్రం..నిధుల విడుదలలో కేంద్రం నిక్కచ్చిగా వ్యవహరిస్తోంది. 15వ ఆర్థిక సంఘం నుంచి గడచిన నాలుగేళ్లలో (2020-21 నుంచి 2023-24 వరకు) తెలంగాణలోని పంచాయతీలకు రూ.6,051 కోట్లు రాగా , ఈ ఆర్థిక సంవత్సరం మాత్రం ఒక్క రూపాయి రాకపోవడమే ఇందుకు నిదర్శనం. 2024 ఫిబ్రవరిలో పాలకమండళ్ల పదవీకాలం ముగియడంతో..ఆ తరువాత నుంచి పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమయ్యే నాటివరకే లెక్కించి నిధులను కేంద్రం విడుదల చేసింది. దీని ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ.1,430 కోట్లలో రూ.6 కోట్లను తగ్గించి రూ.1,424 కోట్లనే విడుదల చేయడం గమనార్హం. కాగా , దేశంలో ప్రస్తుతం అమల్లో ఉన్న 15వ ఆర్థిక సంఘం 2026 వరకు ఉంటుంది. ఈ ఐదేళ్ల (2021 నుంచి 2026 వరకు) కాలానికి పంచాయతీలలో మౌలిక వసతులు , అభివృద్ధి కోసం కేంద్రం రూ. 2,36,805 కోట్లను కేటాయించింది. ఇందులో తెలంగాణకు రూ. 7,565 కోట్లు రావాల్సి ఉంది. కాగా , 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఢిల్లీ మినహా మిగిలిన 28 రాష్ట్రాలకు కలిపి రూ. 60,750 కోట్లను కేటాయించింది. వీటిలో తెలంగాణకు రూ. 1,514 కోట్లను ప్రకటించింది. కానీ , పంచాయతీలలో పాలకమండళ్లు లేని కారణంగా ఇవి అందలేదు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపే..అంటే మార్చి 31లోగా పాలకమండళ్లు ఏర్పడితే ఆర్థిక సంఘం నిధులు వస్తాయని సర్కారు భావించింది. అందు కోసమే మార్చిలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినా..కులగణన , బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాలతో ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో 2024-25 కు సంబంధించి 15వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులు రాష్ట్రానికి అందే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఘనంగా మైనంపల్లి హనుమంతరావు వివాహ వార్షికోత్సవ వేడుకలు



**గజ్వేల్ ఫిబ్రవరి 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆదివారం మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వాణి దంపతుల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, నాయిని యాదగిరి, ఉప్పల ప్రవీణ్, కాంగ్రెస్ శ్రేణులు ఆధ్వర్యంలో మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు వాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్న అంటే నేను ఉన్న అంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ ప్రజల ప్రేమ అభిమానాలు పొందిన మైనంపల్లి హన్మంతరావు ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గోపాల్ రావు, యెర్ల రాజశేఖర్ రెడ్డి, అనిల్ రెడ్డి, మోహన్న అన్నగారి రాజు, బంగారు రెడ్డి, సయ్యద్ బాబా, రాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మరణించిన పలు కుటుంబాలను ప్రామర్శించడం జరిగింది





**-సుజాతనగర్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 16 (మన వార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో,సిపిఎం పార్టీ మండల సీతంపేట గ్రామపంచాయతీ గోల్కొండ గ్రామం నాయకులు బానోత్ వీరు నాయక్ 2 సుజాతనగర్ గ్రామపంచాయతీ అర్జునవాడ గ్రామానికి చెందిన కత్తి సీతమ్మ అకాల మరణం చెందారు, వారి మృతదేహాలు సందర్శించి నివాళులర్పించడం జరిగింది, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లౌడియా సత్యనారాయణ మండల మహిళా నాయకురాలు కనుకుంట్ల నిర్మల, కత్తి బాలకృష్ణ,చిట్లూరి సుధీర్ కుమార్,చంద్రగిరి కొండలు,చంద్రగిరి నరేందర్,నాగులు, కత్తి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, సంతోష్ నాయక్ అనే వ్యక్తి మున్సిపల్ చట్టలకు వెతిరేకంగా జిం2 పర్మిషన్ తీసుకొని జిం6 అదునపు అంతస్థులు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు అని అన్నారు. అలాగే ప్రక్కనే వున్నా సర్వే నెంబర్ 87 ప్రభుత్వ స్థలంలో కొంత ఆక్రమించి ఈ భవనం నిర్మిస్తున్నారు అని స్థానికంగా వున్నా ప్రజలు ఆరోపిస్తున్నారు అని వారు గుర్తు చేశారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఇటు వైపు చూడకపోవడం అనేక అనుమానాలు వస్తున్నాయి అని అన్నారు. కనుక వెంటనే అటి స్థలని పరిశీలించి తగు చర్యలు తుసుకోవాలని వారు డిమైండు చేస్తారు.

## తమిళనాడు ఘటన అమానుషానికి పరాకాష్ట...



**గంభీరావుపేట ఫిబ్రవరి 16( మనవార్త ప్రతినిధి** )గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో దోసల చంద్రం మాట్లాడుతూ దళిత విద్యార్థి బుల్లెట్ నడిపాడని రెండు చేతులు నరకడాన్ని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తీవ్రంగా ఖండించారు బుల్లెట్ నడిపితే అంత వివక్ష చెందాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇంతకుముందు ఉత్తరప్రదేశ్లో గుర్రం ఎక్కడని ఒక పెళ్లి కొడుకును చంపేశారు. ఇప్పుడు బుల్లెట్ నడిపించినందుకు ఒక విద్యార్థి చేతులు నరకడం అనేది చాలా అమానుషమైన ఘటనని. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలయినా ఇంకా ఇలాంటి వివక్ష చూపించడం బాధాకరమైన విషయమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వాన్ని నిందించకపోయిన. సమాజంలో జరుగుతున్న పరిణామాలు తీవ్రంగా ఉటాయన్నారు. ఒక పక్షపాత బుద్ధితో ఎస్సీ చట్టాన్ని నీరు గార్చే పనిలో సుప్రీంకోర్టు ఉందని దోసల చంద్రం ఆరోపణ చేశారు

## భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రచారం




**గంభీరావుపేట ఫిబ్రవరి 16 (మనవార్త ప్రతినిధి)**ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య గెలుపు కొరకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి సీనియర్ నాయకులు రాజు గౌడ్ పత్తి స్వామిరాజ్ రాజిరెడ్డి రవి గౌడ్ సర్వోత్తమ్ డాక్టర్ సత్యనారాయణ ఎర్ర భాస్కర్ నరసింహులు రమేష్ కోక్కు దేవేందర్ రాజు పుల్య నాయక్ యాదవ్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## గృహ ప్రవేశ వేడుకల్లో కవ్వంపల్లి,ప్రణవ్..



**జమ్మికుంట, ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి):**కలెక్టర్ దొడ్డె ఆంజనేయులు నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్సీ,ఇంచార్జి హాజరయ్యారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 14వ వార్డుకు చెందిన జారండ్ రాష్ట్రం దుమ్క జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న దొడ్డె ఆంజనేయులు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు మనకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఆ%శీ%జనేయులు కుటుంబ సభ్యులు సాధనంగా ఇంట్లోకి ఆహ్వానించారు. దొడ్డే పోచయ్య మెమోరియల్ ట్రస్ట్ లోగోను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్ష సెంటర్ ను జమ్మికుంటలో ఏర్పాటు చేయాలి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి):**
ఓపెన్ స్కూల్ పరీక్ష సెంటర్ ను జమ్మికుంట కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యార్థులు నిర్వాహకులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనేక కారణాల వల్ల చదువు మధ్యలో మానివేసిన వారికి మళ్లీ చదువుకోవాలనే కోరికకు దూరవిద్య ద్వారా అందివచ్చిన అవకాశంగా భావించి ఓపెన్ స్కూల్లో చేరి మళ్ళీ చదివుకొనసాగిస్తున్నామని విద్యార్థులు తెలిపారు. వీణవంక, శ్రీరాంపూర్, ఓదెల, ఇల్లందుకుంట మరియు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలాల నుండి విద్యార్థులు అనేక వ్యయప్రాయాసలకొర్చి జమ్మికుంట స్టడీ సెంటర్ కు వచ్చి చదువుకోవడం జరుగుతుందని, ఆర్థిక భారాన్ని భరిస్తూ చదువుపై మమకారంతో వారం వారం సెలవు దినాలలో నిర్వహిస్తున్న క్లాసులకు వచ్చి చదువు కొనసాగిస్తున్నామని తెలిపారు. పరీక్ష సెంటర్ జమ్మికుంటలో కాకుండా హుజురాబాద్ లో ఉండడం వలన మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉన్నదని జమ్మికుంట ఓపెన్ స్కూల్ సెంటర్ లో పదవ తరగతి, ఇంటర్ మీడియట్ చదివే విద్యార్థినీ, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష సెంటర్ ను కూడా జమ్మికుంట కేంద్రంగా ఏర్పాటు చేసి దూర విద్యను దగ్గర చేయాలని కోరారు.

## పాలకులు పరేశానా..!బదిలీ అధికారుల చేతివటంతో బలి కానున్నది ఎవరు..?




**కల్వకుర్తి, ఫిబ్రవరి 16( మన వార్తా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గత అవినీతి అధికారుల చేతివాటంతో నూతన పాలకవర్గం పరేషాన్ కానుందా అని కల్వకుర్తి పట్టణ వాసులు చర్చించుకుంటున్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నాలుగు కూడలిలో దుకాణాల సముదాయాన్ని బహిరంగ టెండర్ ద్వారా నెలసరి అద్దె నిర్ణయించే విధంగా గతంలో కొందరు సామాజిక కార్యకర్తలు పోరాటం చేశారు. ఒక్కో దుకాణం 20వేల రూపాయల పైనే బహిరంగ టెండర్లలో కల్వకుర్తి పట్టణంలోనే నెలసరి అద్దె ఎక్కడ లేని విధంగా అధికఅద్దెకుదక్కించుకొని,అగ్రిమెంట్లు చేసుకొని కూడా అధికారులు, లబ్ధిదారులు కుమ్మక్కై నెలసరి అద్దెను 3000 రూపాయలకు మాత్రమే దుకాణాలనుదక్కించుకున్నట్లురికార్డులనుమార్చుకున్నారనిఅప్పటి అధికారులు బదిలీ సమయంలో వారి చేతివాటం చూపించారని పట్టణవాసులు బహిరంగంగానేచర్చించుకుంటున్నారు. కాగా ఎన్నో విధాలుగా అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ ను అధికారులు, పాలకులు, వ్యాపారులు మార్కెట్ ఆదాయాన్ని కోట్ల రూపాయలు నిలువు దోపిడీ చేస్తూ కొల్లగొట్టారనేది జగమెరిగిన సత్యం. అత్త సొమ్ము అల్లుడి దానం,రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్న చందంగా కల్వకుర్తి మార్కెట్ ఆదాయం వివిధ మార్కెట్లకు కోట్ల రూపాయలుబదులురూపకంగా ఇచ్చి ఓవైపు,గత అధికారులు, పాలకులు, వ్యాపారులు పట్టణ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి చెందకుండా అడ్డుకట్ట వేశారని రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. తాగడానికి కనీసం నీరు సదుపాయం కూడా కల్పించలేకపోతున్నారని మహిళలు కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా సదుపాయాలు లేవని అన్నదాతలు ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొత్త పాలకులతో పాటు కొత్త అధికారి చొరవతోనైనా వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి చెందుతుందా అని అన్నదాతలు ఆశిస్తున్నారు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరం అయినా 20 నుండి 25 వేల నెలసరి అద్దెతో టెండర్ ప్రక్రియలో పాల్గొని దుకాణాన్ని దక్కించుకున్న లబ్ధిదారుల నుండి ప్రభుత్వాన్ని మోసం చేసి మూడు వేల నెలసరి అద్దెను చెల్లిస్తున్న వారి నుండి మిగతా సొమ్ము రికవరీ చేయాలని, వారు చేసిన మోసపూరితమైన కుట్రలపై చట్టమైనచర్యలుతీసుకోవాలని కల్వకుర్తి పట్టణ వాసులు కోరుతున్నారు.

## హమ్ లో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**-మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి...**

**గంభీరావుపేట ఫిబ్రవరి 16 (మనవార్త ప్రతినిధి)** ఆర్ అండ్ బీ రోడ్ల పరిశీలన ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట హమ్ (హైబ్రిడ్ అన్యూటి మోడల్) కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట నుంచి మర్రిమడ్ల మార్గం, నర్మాల నుంచి కోళ్ల మద్ది, ముస్తాబాద్ నుంచి రాజక్క పేట, గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట మార్గంలోని బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్, తాళ్లపల్లి నుంచి గూడెం, ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట నుంచి సిద్దిపేట వరకు హమ్ కింద రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్ బి శాఖహా అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణయ్య డి శాంతయ్య అధికారులు నిఖిల్, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు. మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఓ మతిస్థిమితం లేని మహిళ ఉండగా, కలెక్టర్ తన వాహనాన్ని నిలిపి పరిశీలించారు. ఆమె వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మహిళ అని తెలిపారు. వెంటనే ఆ మహిళకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని వెంటనే తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఆశ్రమానికి తరలించి సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆ మతిస్థిమితం లేని మహిళను సఖి వాహనంలో సిరిసిల్లకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండేపల్లి లోని వృద్ధాశ్రమానికి తరలించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి – గర్నేపల్లి కృష్ణమూర్తి



**గజ్వేల్ ఫిబ్రవరి 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ డాక్టర్ అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపిస్తే గ్రాడ్యుయేట్లకి విద్య, ఉపాధి, సంక్షేమంతోపాటు బంగారు భవిష్యత్తుకు భరోసా, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగాలకు చేయూత, స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన, ఉద్యోగ భద్రత నిరుద్యోగ నిర్మూలనాకు ప్రాధాన్యం గ్రాడ్యుయేట్ల సంక్షేమం మరియు భద్రతకు పెద్దపీట వేస్తామని అన్నారు. ఉద్యోగుల హక్కులకై పోరాటం, న్యాయవాదుల సంక్షేమానికి కృషి, వైద్య రంగ అభివృద్ధికి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. జరుగనున్న ఎన్నికలలో గ్రాడ్యుయేట్ లందరూ మొదటి ప్రాధాన్యత ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## బండరాయితో కొట్టి భార్యను హత్య చేసిన భర్త



**లక్షెట్టిపేట: ఫిబ్రవరి 16 (మన వార్త రిపోర్టర్ మధు చారి)**పట్టణంలోని గోదావరిరోడ్డు కొత్త ప్లాట్స్ లో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో భార్య లకావత్ రాజకుమారి అనే 40సంవత్సరాల మహిళను తన భర్త గణేష్ సిమెంటు ఇటుక, బండరాయితో కొట్టి చంపాడని ఆదివారం ఎస్సై సతీష్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు రోజు మద్యం తాగి భార్యకు ఇతరులతో అక్రమ సంబంధం ఉందని కొడుతూ, తిడుతూ, చంపుతానని బెదిరించేవాడు. అదే క్రమంలో నిన్న రాత్రి భార్యతో గొడవప పడ్డాడు. తన భార్య ఈరోజు ఉదయం 3.30గంటలకు బాత్రూమ్ కు వెళ్లగా వెనకాలే వెళ్లి బాత్రూంలో సిమెంట్ ఇటుక బండరాయితో తలపై కొట్టి చంపారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. తల్లి బుఖ్య రేణుకాబాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## వార్డెన్ నిర్లక్ష్యంతో ఆదివాసి విద్యార్థి మృతి



**-విద్యార్థి మృతిపై పూర్తి విచారణ జరపాలి...**
**-నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులని వెంటనే సస్పెండ్ చేయాలి జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్...**
**-మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం 10,లక్షలు ఎక్స్ గ్రేడ్ ప్రకటించాలి...**

వెంకటాపురం పిబ్రవరి 16 (మనవార్త )ఆదివారం ఆదివారం రోజున వెంకటాపురం మండలంలోని కొమరం భీం కాలనీలో గొండ్వానా సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశంలో ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి విద్యార్థి సోయం వినీత్ మృతి కేవలం ఉద్యోగుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆయన ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రూపాయలు గిరిజన ఆశ్రమ పాఠశాల కోసం ఖర్చు చేసినప్పటికీ ఒక ఆదివాసీ విద్యార్థి ప్రాణాలు కాపాడడంలో విఫలమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాజేడు మండలం పేరూరు ఆశ్రమ పాఠశాలలో గత కొన్ని రోజుల నుండి 8వ తరగతి చదువుతున్న సోయం వినీత్ అనే విద్యార్థి జ్వరంతో బాధపడుతున్నప్పటికీ అక్కడ ఉన్న పాఠశాల వార్డెన్ అలాగే హెచ్ఎం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారని,కేవలం ఆశా వర్కర్ ఇచ్చిన మందులతోనే గడిపాడని సరైన చికిత్స అందించలేదని ఆయన మండిపడ్డారు. ఇది కేవలం పేరూరు ఆశ్రమ పాఠశాల హెచ్ఎం, వార్డెన్ ఉద్యోగుల వల్లే ఈ మృతి జరిగినట్లు ఆరోపించారు. విద్యార్థి తల్లిదండ్రులకు జ్వరం వచ్చినప్పటికీ ఎవరికీ సమాచారం ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఆశ్రమాలకు వచ్చే నిధులన్నీ అక్కడ ఉన్న వార్డెన్లు,హెచ్ఎంలు దొడ్డిదారి పట్టించి పందికొక్కుల మేస్తున్నారని,గిరిజన విద్యార్థులకు మొండి చేయి చూపుతున్నారని ఆయన మండిపడ్డారు. 8వ తరగతి చదువుతున్న సోయం వినీత్ మరణానికి హెడ్మాస్టర్,వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే అని వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేడ్ 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిఎస్పి ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే ఐటీడీఏ ఏటునాగారం పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాల అన్నిటిని డిడి పర్యవేక్షించలని,డిడి పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి అనర్థాలు దారితీస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నా ట్రస్ట్ అధ్వర్యంలో సామూహిక వివాహాలు..



–పాల్గొన్న ప్రణవ్....

**ఇళ్ళందకుంట,ఫిబ్రవరి 16( మన వార్త ప్రతినిధి):** నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వివాహ వేడుకలు జరపడం మంచి కార్యక్రమమని,ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఇళ్ళందకుంట మండలంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పదకొండు మంది జంటలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి–అనిత దంపతులు అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామూహిక వివాహాలు ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాన్న పేరు మీద అన్నా చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబ సభ్యులకు వివాహ వేడుకలు జరిపించడం గొప్ప విషయమని,ఈ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరపాలని ట్రస్టు నిర్వాహకులను కోరారు.ఈ సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కృష్ణారెడ్డి దంపతులను ప్రణవ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పేదవాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు చేస్తామని పీసీసీ సభ్యులు కృష్ణారెడ్డి అన్నారు.సామూహిక వివాహాల అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉచిత అంబులెన్స్ సౌకర్యంతో పాటు,వేసవి దృష్ట్యా పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో మంచినీటి సరఫరా చేస్తామని తెలిపారు.ట్రస్టు ఏర్పాటుకు కృషి చేసిన కుటుంబ సభ్యులకు,సహకరిస్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు,ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# తెలుగు క్రికెట్ ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే న్యూస్

## ఇకపై హైదరాబాద్‌తో పాటు అక్కడ కూడా!




ఐపీఎల్ 2025 కొత్త సీజన్‌కు సమయం ఆసన్నమైంది. పది జట్లు హెూరాహెూరీగా తలపడే ఈ మెగా లీగ్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.తాజాగా ఈ మెగా లీగ్ కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ కూడా ప్రకటించేశారు. ఈ నేపథ్యంలో తెలుగు ప్రేక్షకులను ఉత్సాహపరిచేలా ఓ అదిరిపోయే వార్త బయటకు వచ్చింది.ఇప్పటికే ఈ మెగా లీగ్ ఐపీఎల్ 2025 సీజన్ ను హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోన్న సంగతి తెలిసిందే. అయితే గతేడాది లానే ఈ సారి కూడా ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్నంలోనూ ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. గత సీజన్ లో తొలి రెండు మ్యాచ్ లను వైజాగ్ లో నిర్వహించారు. అలానే ఈ సారి కూడా ఇప్పుడు వైజాగ్‌లో మ్యాచులు నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో వైజాగ్ క్రికెట్ అభిమానులను ఈ వార్త ఫుల్ ఖుషీ చేస్తోంది.ఆ ఇద్దరిలో ఒకడికి కెప్టెన్సీ..ఈ మెగా లీగ్ లో పాల్గొనబోయే 10 ఫ్రాంచైజీల్లో 8 జట్లు తమ సారథులను ప్రకటించాయి. రెండు జట్లు మాత్రం ప్రకటించలేదు. అవే కేకేఆర్, దిల్లీ క్యాపిటల్స్. అయితే దిల్లీ క్యాపిటల్స్ కు కేఎల్ రాహుల్ లేదా అక్షర్ పటేల్‌లో ఒకరికి సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని క్రికెట్ వర్గాల సమాచారం. కానీ దాదాపుగా అక్షర్ పటేల్ కే కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చే ఛాన్స్ ఉందని మరో వాదన వినిపిస్తోంది. చూడాలి మరి ఎవరికి ఈ కెప్టెన్సీ దక్కుతుందో చూడాలి మరి.

# కరాటే ఛాంపియన్‌షిప్ కరాటే పోటీలలో హుజూరాబాద్ విద్యార్థులు ప్రతిభ..




**హుజూరాబాద్,ఫిబ్రవరి16( మన వార్త ప్రతినిధి):**గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న పలువురు కరాటే విద్యార్థులు రాజన్న సిరిసిల్లలోని కృష్ణసాయి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన మార్షల్ రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్షిప్ పోటీలలో హుజురాబాద్ కు చెందిన గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా విద్యార్థుల ప్రతిభ కనబరిచారు.12. సంవత్సరాల కేటగిరిలో కటాస్ లో శ్రీ వెన్నెల గోల్డ్ మెడల్, 8 సంవత్సరాల విభాగంలో కటాస్ లో గౌసియా ఫాతిమా గోల్డ్ మెడల్, 15 సంవత్సరాల విద్యార్థినీల విభాగంలో ఆరెంజ్ బెల్ట్ కేటగిరిలో కటాస్ లో జమ్మికుంట మారుతి నగర్ కు చెందిన జున్ను కావ్య గోల్డ్ మెడల్,13 సంవత్సరాల విభాగంలో కటాస్ లో పి అనుశ్రీ సిల్వర్ మెడల్,10 సంవత్సరాల విభాగంలో కేటగిరి. జీ సహస్ర కటాస్ లో గోల్డ్ మెడల్,13 సంవత్సరాల విద్యార్థుల విభాగంలో వైట్ బెల్ట్ కేటగిరీ రంగాపూర్ గ్రామానికి సిహెచ్ ఆదిత్య వర్ధన్ గోల్డ్ మెడల్, 11 సంవత్సరాలు ఎల్లో బెల్ట్ కేటగిరీలో సిహెచ్ సాయి చరణ్ కటాస్ లో గోల్డ్ మెడల్ సాధించి ఈ ప్రాంతానికి 7గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రస్థాయి మార్షల్ కరాటే పోటీలలో పథకాలు సాధించారు. విద్యార్థినీ విద్యార్థులకు కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మ కైర్యంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తదని అన్నారు.విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న ఎస్కే జలీల్ ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో స్పార్క్ మార్షల కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఒలంపిక్స్ లలో పథకాలు సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం మంచి పేరు తీసుకువస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్,అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ఎండి ఖాలిద్ హుస్సేన్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, 2వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బి యాదిగిరి నాయక్, ప్రముఖ వ్యాపారవేత్త మొహమ్మద్ సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, గోస్కుల మధు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ తౌఫిక్, న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ బి రాజ్ కుమార్, డైరెక్టర్ టీ గోపాల్, డైరెక్టర్ వెంగళరావు, గ్లోబల్ షోటోఖాన్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, సోషల్ మీడియా నాయకుడు తులసి లక్ష్మణామూర్తి, విద్యార్థులను అభినందించారు.

# నాగచైతన్య కెరీర్‌లో అరుదైన మైల్ స్టోన్

# కలెక్షన్లలో తండేల్ సరికొత్త రికార్డు



నాగచైతన్య, సాయిపల్లవి కలిసి నటించిన తండేల్ మూవీ అరుదైన మైల్ స్టోన్‌ని చేరుకుంది. ఈ మూవీ వందకోట్ల క్లబ్‌లో చేరి చైతూ లైఫ్ టర్నింగ్ హిట్‌గా నిలిచింది.నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్, బన్నీవాసు నిర్మించిన విషయం తెలిసిందే. విడుదలై(ఫిబ్రవరి 7) రెండు వారాలు పూర్తి చేసుకుంది. ఇప్పటికీ మంచి ఆదరణ పొందుతుంది. కలెక్షన్ల పరంగా దుమ్మురేపుతుంది.తాజాగా తండేల్ అరుదైన రికార్డుని సొంతం చేసుకుంది. నాగచైతన్యని టైర్ 2 హీరోల్లో స్థానం కల్పించింది. అంతేకాదు ఆయన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ వంద కోట్ల క్లబ్‌లో చేరింది.విడుదలైన రెండు వారాల్లో ఈ సినిమా వంద కోట్లు వసూలు చేయడం విశేషం. సెకండ్ వీక్ ముగియకముందే, ఓవర్సీసిస్ లో %వి%1 మిలియన్(సుమారు పది కోట్లు) దాటింది. ఓవర్సీస్‌లో చాలా మంది స్టార్ హీరోల సినిమాలను మించి కలెక్షన్లు రావడం విశేషం.తండేల్%–% మూవీ నాగచైతన్య కెరీర్‌లోనే మైల్‌స్టోన్ మూవీగా నిలిచింది. ఇన్నాళ్లు ఆయన హిట్ కోసం స్ట్రగుల్ అవుతూ వస్తున్నాడు. సరైన బ్రేక్ కోసం స్ట్రగుల్‌అవుతున్నాడు. మజిలి తర్వాత చెప్పుకోదగ్గ హిట్ లేదు.ఈ క్రమంలో ఇప్పుడు తండేల్ రూపంలో బ్లాక్ బస్టర్ పడింది. కెరీర్ పరంగా, ఇమేజ్ పరంగా, మార్కెట్ పరంగా ఈ మూవీ చైతూని ఒకేసారి పది మెట్లు ఎక్కించింది. కెరీర్ పరంగా ఆయనకు మరో ఐదారేళ్లు తిరుగులేదని చెప్పొచ్చు.నాగచైతన్య కష్టం, అద్భుతమైన నటన, అలాగే సాయిపల్లవి మెస్మరైజ్ చేసే యాక్టింగ్, డాన్సులు, బలమైన కథ, మత్స్యకారుల యదార్థ జీవితాలు, మ్యూజిక్, నిర్మాణ విలువలు సినిమాని ఆకట్టుకోవడంలో కీలక పాత్ర పోషించాయి.దీంతోపాటు దర్శకుడు చందూ మొండేటి సినిమాని ఎమోషనల్‌గా తీర్చిదిద్దిన తీరు సినిమాకి హైలైట్‌గా నిలిచింది. క్లైమాక్స్ కీలక పాత్ర పోషించింది. సినిమాని పెద్ద హిట్ చేసిందని చెప్పొచ్చు.